RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, మే 23, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 39 | పేజీలు: 8 | వెల : రూ.1



మణుగూరు - రామగుండం రైల్వే లైన్

2లో

# ఐఏఎస్ పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకు



## సుప్రీం కోర్టు సూటి ప్రశ్న

న్యూఢిల్లీ, మే 22, ( వాయిస్ టుడే ): రిజర్వేషన్ల ప్రయోజనాలు పొంది విద్యాపరంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలకు ఇంకా కోటా ఎందుకని సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని 'క్రీమీ లేయర్' మినహాయింపులపై దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. సమాజంలో ఒకసారి ఆర్థిక, సామాజిక ఎదుగుదల వచ్చాక కూడా మళ్లీ రిజర్వేషన్లు కోరడాన్ని కోర్టు తప్పుబట్టింది."తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులు అయితే, వారి పిల్లలకు ఇంకా రిజర్వేషన్లు ఎందుకు? విద్యాపరమైన, ఆర్థికపరమైన సాధికారత వచ్చినప్పుడు సమాజంలో హోదా దానంతట అదే మారుతుంది. ఒకసారి విద్యా, ఆర్థిక ఎదుగుదల ద్వారా సామాజిక మార్పు వచ్చాక.. మళ్లీ వారి పిల్లలు కూడా రిజర్వేషన్లు కోరితే ఈ వ్యవస్థ నుంచి మనం ఎప్పటికీ బయటపడలేం. ఉన్నత స్థాయికి చేరిన వారిని కోటా ప్రయోజనాల నుంచి మినహాయిస్తూ ఇప్పటికే పలు ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది."విద్యార్థుల తల్లిదండ్రులు మంచి ఉద్యోగాల్లో ఉంటూ, మంచి ఆదాయం సంపాదిస్తున్నా.. వారి పిల్లలు మళ్లీ రిజర్వేషన్లు కావాలంటున్నారు. నిజానికి వారు రిజర్వేషన్ల పరిధి నుంచి బయటకు రావాలి. రిజర్వేషన్ల వల్ల ఒక తరం ఉన్నత స్థాయికి చేరుకున్నాక తదుపరి తరం అర్హతలపై కచ్చితంగా సమీక్ష జరగాలి. అప్పుడే సమాజంలో సమతుల్యత ఉంటుంది" అని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఇదే సమయంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లపై కూడా కోర్టు మాట్లాడింది. "ఈడబ్ల్యూఎస్ కోటా అనేది కేవలం ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా ఇచ్చేది. అందులో సామాజిక వెనుకబాటుతనం అనే కోణం ఉండదు" అని జస్టిస్ నాగరత్న వివరించారు. ఈ మొత్తం వ్యవహారంపై స్పందించాల్సిందిగా కోరుతూ సుప్రీంకోర్టు సంబంధిత పక్షాలన్నింటికీ నోటీసులు జారీ చేసింది.



# అవినీతి క్లబ్‌లో మరో అక్రమార్కుడు

**మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్**

**నివాసాల్లో ఏసీబీ సోదాలు.. భారీగా ఆస్తులు గుర్తింపు**

**ప్రతిగా రూ.వంద కోట్లకు పైగా అయాచిత లబ్ధి పొందినట్లు అంచనా**

**హైదరాబాద్, మే 22, (వాయిస్ టుడే):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ నివాసాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేసి ఆయనకు చెందిన ఎనిమిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్ పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు కాజేసినట్లు ఆరోపణలు వచ్చాయి.అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. భూములను తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి ఆ తర్వాత రియల్టర్లకు ధారాదత్తం చేసినట్లు అధికారులు గుర్తించారు. ఒక రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. దీంతో అధికారులు ఆదాయానికి మించి ఆస్తుల కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**శేరిలింగంపల్లి తహసీల్దార్‌గా అక్రమాలపై ఆరా**

వంశీమోహన్ 2019-23 మధ్య కాలంలో శేరిలింగంపల్లి తహసీల్దార్‌గా పనిచేశాడు. ఈ మండలంలో విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు కట్టబెట్టడంలో కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. శేరిలింగంపల్లి, మియాపూర్, గుట్టలబేగంపేట్, మాదాపూర్, ఖానామెట్, గచ్చిబౌలి, గోపన్‌పల్లి, హఫీజ్‌పేట్ తదితర ప్రాంతాల్లోని రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వభూములు వివాదాలలో ఉండగా.. ఓవైపు కోర్టు కేసులు నడుస్తుండగానే మరోవైపు ప్రైవేటు వ్యక్తులు ఈ భూముల్లో పాగా వేశారు. ఓ కలెక్టర్‌తో కలిసి వారికి సహకరించడం ద్వారా వంశీమోహన్ పెద్దఎత్తున అయాచిత లబ్ధి పొందినట్లు ఆరోపణలున్నాయి.



# అల్లాడుతున్న ఉత్తర తెలంగాణ

అదిలాబాద్, మే 22, ( వాయిస్ టుడే ) : తెలంగాణ రాష్ట్రంలో భానుడు భగభగలాడుతున్నాడు. గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఎండల తీవ్రత ప్రస్తుతం పతాక స్థాయికి చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా నమోదు అవుతుండటంతో జనం ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితి తీవ్రతను గమనించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేస్తూ హెచ్చరికలు చేసింది. రాష్ట్రంలో మంగళవారం నాటి వాతావరణ గణాంకాలు భయం గొల్పుతున్నాయి. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ఐలాపూర్‌లో 45.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత చాలా ముందుగానే పెరిగింది. 2025 మే 19న రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రత 41.9 డిగ్రీలు ఉండగా, ఈ ఏడాది అదే సమయానికి 45.9 డిగ్రీలకు చేరుకోవడం వాతావరణ మార్పుల తీవ్రతకు అద్దం పడుతోంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు మార్కును దాటేశాయి. హైదరాబాద్‌లో వేడి తీవ్రం 43 డిగ్రీలుగా నమోదు అయ్యింది. తీవ్రమైన ఎండల కారణంగా రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మంగళవారం వడ దెబ్బకు గురైన నలుగురు వ్యక్తులు మరణించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరుకు చెందిన రాచర్ల రాజు అనే రైతు మరణించాడు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారానికి చెందిన శామ్యూల్ అనే కార్మికుడు, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం మత్తడిగూడకు చెందిన లచ్చు అనే వృద్ధురాలు, శాంతినగర్‌కు చెందిన బిరుదుల కిరణ్ కుమార్ వడదెబ్బకు ప్రాణాలు వదిలేశారు. గాలిలో తేమ శాతం గణనీయంగా పడిపోవడం ఈ తీవ్రమైన వేడికి ప్రధాన కారణంగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గాలిలో తేమ 50 శాతం లోపు మాత్రమే ఉంటోంది. సాధారణంగా రాత్రివేళల్లో వచ్చే చల్లని గాలులు కూడా ఇప్పుడు వీయకపోవడం వల్ల రాత్రిపూట కూడా ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వేడి ప్రభావం మరింత ఎక్కువగా ఉంటోంది. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 46 నుంచి 47 డిగ్రీల మధ్య నమోదు అయ్యే ఛాన్స్ ఉండటంతో వాతావరణ శాఖ కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల. ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నం వేళ జనం బయటకు రావడం ప్రాణాపాయమని అధికారులు

- మిగతా 2వ పేజీలో

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే
# ఫ్యూచర్ సిటీ రద్దు
### హరీశ్ రావు




**హైదరాబాద్, మే 22, (వాయిస్ టుడే):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఫార్మా సిటీ'ని మళ్లీ పునరుద్ధరిస్తామని హరీశ్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం తాము 16 వేల ఎకరాల భూసేకరణ చేశామన్నారు. దానికి కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అన్ని క్లియరెన్సులు కూడా వచ్చాయని వెల్లడించారు. ఏ ఉద్దేశంతోనైతే రైతుల దగ్గర నుంచి భూములు తీసుకున్నామో దానికి భిన్నంగా భూమిని వేరే అవసరాల కోసం వాడితే ఆ ల్యాండ్‌ను తిరిగి రైతులకే ఇచ్చేయాలని చట్టం చెబుతోందని తెలిపారు. ఫార్మా సిటీని రద్దు చేసి వేరే ప్రాజెక్ట్ పెడితే చట్ట ప్రకారం ఆ భూములను రైతులకు వెనక్కి ఇచ్చేయాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని విమర్శించారు.ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని రేవంత్ సర్కార్ హైకోర్టులో కేసు విచారణ సందర్భంగా అబద్ధాలు చెప్పిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓవైపు కోర్టుకు ఫార్మా సిటీ కొనసాగిస్తామని చెబుతూనే మరోవైపు ఫ్యూచర్ సిటీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. ఫార్మా సిటీ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని చట్ట ప్రకారం దాన్నే కొనసాగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.




## సీఎం రేవంత్ ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలి

### తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మిగతా 2లో




# రెండు ప్యాకేజీలుగా రీజినల్ రింగ్ రోడ్డు

**హైదరాబాద్ మే 22, ( వాయిస్ టుడే ):** తెలంగాణ ప్రభుత్వం కేంద్రం సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగుపడింది. కేంద్రం ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తరభాగం పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. 5 ప్యాకేజీలను 2 ప్యాకేజీలుగా కుదించి వేర్వేరుగా ఎన్‌హెచ్‌ఏఐ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ రీజినల్ రింగ్ రోడ్డు మొత్తం 161.518 కిలోమీటర్లు ఆరు వరుసలుగా రూ.9,362.4 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రీజినల్ రింగ్ రోడ్డు టెండర్లకు సంబంధించి జులై 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు గడువు ఉంది.. ఆలోపు ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పించాలని అధికారులు సూచించారు. ఆ మరుసటి రోజు బిడ్‌లు తెరుస్తారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన ఈ ఆర్‌ఆర్‌ఆర్ పనులు చేపట్టాల్సి ఉంటుందని ఎన్‌హెచ్‌ఏఐ నోటిఫికేషన్‌లో తెలిపింది.ఈ ఆర్‌ఆర్‌ఆర్ సంగారెడ్డి

- మిగతా 2వ పేజీలో




# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం - దేశ సగటు కంటే వేగంగా అభివృద్ధి**

**మహిళా సంఘాల వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు**

**బ్యాంకులు రాష్ట్ర అభివృద్ధికి వ్యూహాత్మక భాగస్వాములుగా వ్యవహరించాలి**

2లో

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 23 మే 2026



# పంట కొనుగోళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో పంట కొనుగోళ్ల సంక్షోభం తీవ్రంగా ఉందని, దీనిపై ప్రభుత్వం వెంటనే లెక్కలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాను పలు జిల్లాల్లో పర్యటించి రైతుల దుస్థితిని ప్రత్యక్షంగా చూశానని కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాసినా, ముఖ్యమంత్రి మరియు సంబంధిత మంత్రులు సమస్యను పరిష్కరించకుండా అవాస్తవాలు చెబుతున్నారని ఆరోపించారు.

### క్యాబినెట్‌లో రైతు సమస్యలపై చర్చించాలి

రేపు జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పంట కొనుగోళ్ల సంక్షోభాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని చర్చించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

### రైతుల మరణాలపై ప్రభుత్వం స్పందించాలి

పంట కొనుగోళ్ల ఆలస్యం, ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు, మరణాలకు పాల్పడుతున్నారని సమాచారం అందించినా ప్రభుత్వం వాటిని ఖండిస్తూ "ఎవరూ చనిపోలేదు" అని చెబుతోందని విమర్శించారు. అవసరమైతే బాధిత రైతుల వివరాలను ప్రభుత్వానికి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# సీఎం రేవంత్ ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలి

## తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్వర్యంలో శుక్రవారం నాడు నిరసన కార్యక్రమం జరిగింది. పార్టీ ఆధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తదితరులు పాల్గొన్నారు. కవిత మాట్లాడుతూ రైతుల గోస పట్టని సర్కారుకు బుద్ధి రావాలని సెక్రటేరియట్ ముందు నిరసన తెలపడం జరిగింది.ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసి వారికి బాసటగా నిలవాలన్న సోయి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మండుతున్న ఎండలతో వడదెబ్బకు గురై కల్లాల్లోనే ఊపిరి వదులుతున్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మక్కలు, పొద్దుతిరుగుడు పువ్వు, జొన్నలను ఆరబెడుతూ  కాంటా వేసే వారి కోసం ఎదురు చూస్తున్నారు. తూకంలో తరుగు తీస్తున్నారు. తేమ పేరిట కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్నారు.  ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ గా చెప్తూ రైతులను మిల్లర్లు మోసం చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు.  రెండున్నరేళ్లుగా వ్యవసాయ శాఖను సమీక్షించని సీఎం రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకుని ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలని అన్నారు. పండిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తున్నది.  ఇవాళ సెక్రటేరియట్ ముందు వడ్లు పోసి నిరసన తెలిపాం. ఇది శాంపిల్ మాత్రమే... వానలు పడే లోపే కొనుగోళ్లను పూర్తిచేయకపోతే... తెలంగాణ రక్షణ సేన రంగంలోకి దిగుతుంది. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణలో తిరగలేని పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# రెండు ప్యాకేజీలుగా రీజినల్ రింగ్ రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా గిర్మాపూర్‌లో మొదలై.. యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి దగ్గర ముగుస్తుంది. ప్యాకేజీ 1లో 83.518 కిలోమీటర్లు పొడవున సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు రూ.4,918.71 కోట్లు వ్యయంగా అంచనా వేస్తున్నారు. ప్యాకేజీ 2లో మొత్తం 78 కిలోమీటర్లు కాగా.. రూ.4,443.69 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే ప్యాకేజీ-1, ప్యాకేజీ-2లో భూమిని సేకరించారు. ఈ ===లో 9చోట్ల నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు కనెక్ట్ అవుతాయి. 9 టోల్‌ప్లాజాల్లు, 44 పెద్ద బ్రిడ్జిలు, 127 చిన్న బ్రిడ్జిలు, 44 అండర్ పాస్‌లు, 4 ఆర్వోబీలు రానున్నాయి.రెండేళ్లుగా ఆర్ఆర్ఆఱ్ ఉత్తర భాగం పనులు వాయిదాపడుతున్నాయి. 2024 డిసెంబర్‌లో రీజినల్ రింగ్ రోడ్డును 4 వరుసలుగా ఐదు ప్యాకేజీలలో నిర్మించేందుకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వాస్తవానికి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు సంబంధించి గతేడాది నవంబరు నెలలో ఆరు వరుసలుగా ఐదు ప్యాకేజీలుగా విభజించి ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. కానీ కొన్ని కారణాలతో బిడ్‌లు దాఖలు కాలేదు. ఎన్‌హెచ్ఏఐ ఈ ఏడాది ఫిబ్రవరిలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం పనులను రెండు ప్యాకేజీలకు కుదించింది. అలాగే ఆర్ఆర్ఆర్‌కు ఎన్‌హెచ్-161ఏఏ నంబరు కూడా కేటాయించారు. తాజాగా రెండు ప్యాకేజీలుగా మార్చి నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఈ బిడ్‌లు తెరిచిన టెండర్ ఖరారు చేసిన తర్వాత లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ అందిన మూడేళ్లలో పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. అన్నీ కుదిరితే 2029నాటికి ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. మొత్తం మీద ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ మొదలైంది.

# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

హైదరాబాద్: 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మీఖ్రీశ్రీబ దీష్ఘ్ఖఐ ఎఱనెత్తుఖితీఖ్రు స్పష్టం చేశారు. సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారత, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ నది పునరుజ్జీవనం వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మంత్రి ూబఎఖ్రిశ్రీఖు చీఖ్రస్త్రవంఖ్రుతీఖు ఞశీ, ఉన్నతాధికారులు, ఆర్బీఐ ప్రతినిధులు, బ్యాంకుల ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్న భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపై కీలక అంశాలను వెల్లడించారు.




### తెలంగాణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లకు, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు. 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో తెలంగాణ దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి బ్యాంకులు లక్ష్యాన్ని మించి రుణాలు అందించడం అభినందనీయమని తెలిపారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించారని వెల్లడించారు. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు, అనుబంధ రంగాలకు బ్యాంకులు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమన్నారు.

పారిశ్రామిక రంగానికి మరింత రుణ సహాయం అవసరం

తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని పేర్కొన్న భట్టి విక్రమార్క, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, మహిళా, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు ఇచ్చే విద్యా రుణాలు భవిష్యత్‌పై పెట్టుబడులని పేర్కొంటూ, యువత ఉన్నత విద్య కోసం బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని కోరారు.

### మహిళా సాధికారతకు పెద్దపీట

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాలు, చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాల్లో ప్రవేశించే మహిళా పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున రుణాలు అందించాలని సూచించారు.

### సేవల రంగానికి భారీ అవకాశాలు

తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని, దీనివల్ల సేవల రంగానికి విస్తృత అవకాశాలు ఏర్పడుతున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వృద్ధి రేటు ప్రస్తుతం 10.7 శాతంగా ఉండగా, దేశ సగటు వృద్ధి రేటు 8.2 శాతమేనని పేర్కొన్నారు. దేశ సగటు తలసరి ఆదాయం రూ.2.1 లక్షలు కాగా, తెలంగాణ తలసరి ఆదాయం రూ.4.18 లక్షలతో దేశంలో అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు.

### మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్‌పై దృష్టి

మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలకు బ్యాంకులు మరింత రుణ సహాయం అందించాలని సూచించారు.

### కొత్త ఇండస్ట్రియల్ హబ్‌లకు రూపకల్పన

రాష్ట్రంలో త్వరలోనే ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించడమే లక్ష్యమని తెలిపారు. బ్యాంకులు కేవలం ఆర్థిక లావాదేవీల సంస్థలుగానే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి వ్యూహాత్మక భాగస్వాములుగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# అల్లాడుతున్న ఉత్తర తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఒకవైపు ఎండలు మండుతుంటే, మరోవైపు మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గాలి వాన బీభత్సం సృష్టించింది. మెదక్, సిద్ధిపేట జిల్లాల్లో అకాల వర్షం కురిసింది. భారీగా వీచిన గాలులు కారణంగా చెట్లు విరిగిపడం, ఇళ్ల రేకులు ఎగిరిపోవడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఆస్తి నష్టం పంట నష్టం కూడా జరిగింది. రానున్న 3-4 రోజుల పాటు ఈ ఎండల తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. అందుకే ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ క్షేమంగా ఉండాలని సూచిస్తున్నారు.



### ఒక వైపు ఎండ.. మరో వైపు ఉక్కపోత..

సూర్యభగవానుడు నరసింహా అవతారమెత్తాడు.. ప్రజలపై సూర్యాగ్రరూపం చూపిస్తున్నాడు.. మునుపెన్నడూ లేని విధంగా భూమి పై ఆక్రోశంతో అగ్నిఘోలం చూపిస్తున్నట్లు మంటలు మండిస్తున్నాడు.. ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ ఈ ఏడాది బానుడు భగభగమండిపోతున్నాడు. గత నాలుగు రోజులుగా భానుడి ప్రతాపానికి  ప్రజలు బెంబేలెత్తుతున్నారు. దీంతో తెల్లవారుజామున నుంచి ఎండ తన ప్రభావం చూపిస్తోంది. మధ్యాహ్నం 12గంటల నుంచి అగ్ని గోళంను తలపిస్తోంది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 48డిగ్రీల ఉష్ణోగ్రతలతో బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. గతేడాది 40డిగ్రీలతో ఆగిపోయిన ఎండలు, ఈ ఏడాది ఉగ్ర రూపాన్ని చూపిస్తున్నాయి. ఖమ్మం పట్టణం లో 44 డిగ్రీల నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుంది.ఒక వైపు ఎండ, మరో వైపు ఉక్కపోత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం 7గంటల నుంచి రాత్రి 6గంటల వరకు ఎండు తీవ్రత ఎక్కువగా ఉండగా, 24గంటల పాటు ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రోజంతా చెమటలతో అల్లాడిపోతున్నారు. ప్రజలు, చిరు వ్యాపారులు, ముఖ్యంగా డ్రైవర్లు బెంబెలెత్తు తున్నారు. ఎండు, ఉక్కపోతకు కూలర్లు, ఏసీలు పనిచేయడం లేదు. ఎండ తీవ్రతకు ప్రజలు వణికిపోతున్నారు.  ఉదయం 10 గంటలకు రోడ్లు కాళీ అవుతున్నవి. వీధి వ్యాపారాలు వారి వారి వ్యాపారాన్ని బంద్ చేసి, వారి వ్యాపార సామాగ్రికి జాబు కాగితాలతో కప్పి ఇళ్లకు వెళ్తున్నారు. రోడ్లన్నీ  10 గంటలకే ఖాళీ అవుతుండటముతో కొన్ని షాప్ ల వారు కూడా 11 గంటలకు షాప్ లను బంద్ చేసి ఇంటికి వెళ్తున్నారు. చిన్న పిల్లలు, పెద్ద వారు ఈ వేడి గాలులకు, ఊక్క పోతకి తట్టుకోలేక పోతున్నారు.సాయంత్రం 7 గంటలకు కూడా వేడి  గాలులు తగ్గడం లేదు. ఇక బిల్డింగ్ కార్మికులు, రోజు వారి పనులు చేసికొనే వారి పరిస్థితి అత్యంత దారుణం. గతంలో కూడా మేము బిల్డింగ్ పనులు చేసాము, కానీ ఎన్నడూ ఇంత వేడి చూడలేదు అని అంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని మాకు ఇంట్లో వుంటే పూట ఎలా గడుస్తుందని రోజు వారి పనులు చేయనుకోనే వారు బిల్డింగ్ కార్మికులు అంటున్నారు.ఉదయం నుండి రాత్రి వరకు వుండి అమ్ముకొంటేనే మా ఇల్లు గడుస్తవి, ఈ ఎండల వలన 10 గంటలకే ఇళ్లకు వెళ్లి మళ్ళీ సాయంత్రం వస్తున్నాము, మా వ్యాపారాలు సగానికి సగం తగ్గావని, రెండు సార్లు ఇళ్లకు వెళ్ళటంతో ఖర్చులు కూడా పెరిగావని వీది వ్యాపారాలు చెబుతున్నారు.

**ప్రభుత్వం హెచ్చరిక :** ఎండల తీవ్రత మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ప్రజలేవ్వరు బయటకు రావోద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మరింత ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, అవసరముంటేనే బయటకు రావాలని అధికారులు చెబుతున్నారు.  తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.  మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళవద్దని ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది.ఊరి ప్రయాణాలు రద్దు చేసుకోవాలని సూచించారు. అయితే ఎండలు తగ్గాలని ప్రజలు దేవుడ్ని జనం ప్రార్థిస్తున్నారు.. మరీ రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత పెరుగుతుందా..,? తగ్గుతుందా..? వేచి చూడాల్సిందే..?

# మణుగూరు రామగుండం రైల్వే లైన్

కరీంనగర్, మే 22, ( వాయిస్ టుడే ): రామగుండంలో రైలు ఎక్కి మేడారంలో మొక్కులు చెల్లించుకొని, ఆ తర్వాత భద్రాచలంలో రైలు దిగి రాముణ్ని దర్శించుకుంటే..? భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్లో రైలు ఎక్కి విశాఖపట్నంలో దిగి బీచ్‌లో ఎంజాయ్ చేసి.. మళ్లీ భద్రాచలం రోడ్ మీదుగానే రామగుండం వెళ్లిపోతే..? ఊహ భలే ఉంది కదా. కొత్తగా ఏర్పాటు కానున్న రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌తోపాటు.. ఇప్పటికే రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భద్రాచలం రోడ్-కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటయితే ఈ కల త్వరలోనే సాకారం కానుంది.తెలంగాణలో మరో కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను కలుపుతూ కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. మణుగూరు-రామగుండం కొత్త రైలు మార్గాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.5818.45 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రయివేట్ భాగస్వామ్యంలో పూర్తి చేయనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మణుగూరు-రామగుండం మధ్య 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లడానికి భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణించాల్సి వస్తోంది.కొత్త రైల్వే అందుబాటులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గిరిజనుల అతిపెద్ద జాతర జరిగే మేడారం ప్రాంతానికి రైలులో వెళ్లొచ్చు. మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, గోపాలరావుపేట మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలు మార్గం న్యూఢిల్లీ-చెన్నై మార్గంలోని విజయవాడ-నాగ్‌పూర్ సెక్షన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.ప్రజా రవాణాతోపాటు బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు, ఖనిజాల ఎగుమతులకు ఈ రైల్వే మార్గం కీలకం కానుంది. పెద్దపల్లి, ములుగు జిల్లా ప్రజలు మేడారం, భద్రాచలం లాంటి ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతంగా వెళ్లడానికి వీలవుతుంది.ఏడాదిలోగా భూసేకరణ చేపట్టాలని.. మరో నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. భూసేకరణ, అనుమతులు, డీపీఆర్ రూపకల్పన లాంటి పనులను రైల్వే శాఖ చూసుకుంటుంది. రైలు మార్గం నిర్మాణం, నిధుల సమీకరణతోపాటు 45 ఏళ్లపాటు ఈ రైలు మార్గ నిర్వహణ బాధ్యతను ప్రయివేట్ సంస్థకు అప్పగిస్తారు. రైల్వే శాఖ పీపీపీ మోడల్‌కు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించిన తర్వాత టెండర్లను ప్రారంభిస్తారు.

ఈ కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడం సులభం అవుతుంది. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం-పాండురంగాపురం వరకు 186 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ లైన్‌కు సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తయ్యింది. అలాగే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), డోర్నకల్ స్టేషన్ల మధ్య డబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. దీంతోపాటు భద్రాచలం రోడ్ నుంచి ఆంధ్రాలోని కొవ్వూరు వరకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే తెలంగాణలోని సత్తుపల్లి వరకు 56 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని బొగ్గు రవాణా కోసం ఉపయోగిస్తున్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు రైల్వే లైన్ కోసం డీపీఆర్ సిద్ధమైంది. భద్రాచలం రోడ్-కొవ్వూరు లైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖపట్నం నగరాల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరో 5-10 ఏళ్లలో ఈ మూడు రైల్వే మార్గాలు పూర్తయితే.. భద్రాచలం రోడ్ మీదుగా విశాఖ నుంచి రామగుండం, హైదరాబాద్ లాంటి నగరాలకు రైళ్లను నడపొచ్చు. గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు.. ఉత్తర తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలకు, ఒడిశాలోని గిరిజన ప్రాంతాలకు భద్రాద్రి జిల్లాలోని రైల్వే స్టేషన్లు జంక్షన్‌లా మారతాయి.రామగుండం రైల్వే స్టేషన్‌కు ఉత్తర భారతదేశంలోని న్యూఢిల్లీ, ఆగ్రా, లక్నో, వారణాసి, గ్వాలియర్, నాగ్‌పూర్, ముంబై లాంటి కీలక నగరాలతోపాటు.. సౌతిండియాలోని చెన్నై, బెంగళూరు, తిరువనంతపురం లాంటి కీలక నగరాలతో రైల్వే పరంగా అనుసంధానం ఉంది. ఈ కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే రామగుండం నుంచి విశాఖపట్నం, రాజమండ్రి లాంటి నగరాలకు దూరం తగ్గడంతోపాటు కనెక్టివిటీ మెరుగవుతుంది.



## జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు

హైదరాబాద్, మే 22: జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ కల్చరల్ కన్వీనర్ పి.వెంకటేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడికి తరలివెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సురేందర్ రెడ్డి, ఇ.శ్రీనివాస్ రాజ్, పి.వెంకటేశ్వర్ ముదిరాజ్, ఓబీసీ నిజాంపేట అధ్యక్షుడు నాగరాజు. సుభాషిణి, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలకు అహ్వానించిన కేంద్రమంత్రి కిషన్రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎఫ్ సెట్ 2026 ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థిని ఎం.రుషిని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ఘన సన్మానం



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఎఫ్ సెట్ 2026 ఫలితాల్లో అత్యంత ప్రతిభను కనపరిచి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించిన చిలుకానగర్ డివిజన్ వాస్తవ్యురాలు విద్యార్థిని ఎం.రుషి ని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ శాలువాతో సత్కరించి అందజేసి ఘనంగా సన్మానించారు. చిలుక నగర్ డివిజన్ నాయకులు తెలంగాణ సంపత్..ప్రతిభకు స్థాయి, అంతస్తు, హోదా ఇవేవీ ముఖ్యం కాదని, సాధించాలనే తపన, ఆకాంక్ష పట్టుదల ఎంతటి విజయాన్నైనా సాధించి పెడతాయని నిరూపించిన విద్యార్థిని రుషి ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తి అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు...తెలంగాణ లోని విద్యార్థులు విద్యార్థిని రుషిని ప్రేరణగా తీసుకొని తమ జీవితాలకు బంగారు బాట వేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ నాయకులు తెలంగాణ సంపత్ పాల్గొన్నారు.



## జవహర్ నగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన ఎంఎంసి కమిషనర్, ఎంపిలు

### శాశ్వత పరిష్కారం కోసం సమాలోచనలు

నాగారం, మే 22:-(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం శుక్రవారం పర్యటించిన అధికార, ప్రజాప్రతినిధుల బృందం రాంకీ సంస్థ ప్రతినిదులతో చర్చలు జరిపింది. మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి లు ముఖ్యమంత్రి అదేశాల మేరకు డంపింగ్ యార్డు ను పరిశీలించడం జరిగింది. రోజు వారిగా వచ్చే చెత్త ఎంత శుద్దీకరణ కోసం ఏలాంటి పద్ధతులు అవలంబిస్తున్నారు, ప్రజలకు నష్టం జరగకుండా ఉండాలంటే ఏం చేయాలనేదాని మీద అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, ఆర్టీఎ మెంబెర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ముప్పు రామ రావు, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సదానంద్,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



## గాజులరామారంలో సంస్కృత భాషా సంభాషణకు శ్రీకారం

### ది మోడరన్ స్కూల్లో 10 రోజుల ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం

కూకట్పల్లి : మే 22(వాయిస్ టుడే): గాజులరామారం డివిజన్ మహదేవపురంలోని ది మోడరన్ స్కూల్ లో సంస్కృత భారతి ఆధ్వర్యంలో సంస్కృత భాష సంభాషణపై 10 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సంస్కృతం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప భాష అని పేర్కొన్నారు. విద్యార్థులు, పిల్లలు, పెద్దలు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని సంస్కృత భాషపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తోట వందన్ బాబు, సంస్కృత భారతి ప్రతినిధులు రాజీవ్ గజ్రేకర్, విశ్వపతి, సుధాకర్, ఆంజనేయులు, నారాయణరావు, వసంత పాల్గొన్నారు.




## గ్రేటర్ గెలుపే లక్ష్యం..

### కూకట్పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలతో నాయకుల ముఖాముఖి సమావేశం

కూకట్పల్లి : మే 22(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించి పార్టీ బలోపేతం, రానున్న ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ఈ సమావేశానికి కూకట్పల్లి నియోజకవర్గ ఎన్నికల కమిటీ ఇంచార్జ్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, తెలంగాణ ప్రభుత్వ టెక్నికల్ సర్వీసెస్ చైర్మన్ మన్నె సతీష్, కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో బీఎల్ఏల నియామకం, ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన, అలాగే నూతన పార్టీ కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తల సమన్వయంపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసికట్టుగా పని చేసి గ్రేటర్ పీఠాన్ని దక్కించుకుంటామనే ధీమా వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్లో ఘనంగా ఆదం విజయకుమార్ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు



నాచారం (వాయిస్ టుడే): సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఆదం విజయకుమార్ జన్మదిన వేడుకలు నగరంలోని పలు ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లాలాపేట్కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు గర్ష మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆకుల సంపత్ కుమార్, చందుపట్ల సంజయ్ కుమార్, చందుపట్ల అరవింద్ తదితరులు పాల్గొని ఆదం విజయకుమార్కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆదం విజయకుమార్కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటింటి సర్వే బీసీల భవిష్యత్తుకు బలమైన ముందడుగు

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, మే 22: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో బీసీలందరూ పాల్గొని బీసీల భవిష్యత్తుకు బలమైన ముందడుగు వేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. ఇంటింటికి వచ్చే సర్వే బృందాలకు ప్రతి ఒక్కరూ సహకరించి జనగణనలో పాల్గొనాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. సిబ్బంది అడిగే ప్రశ్నలకు సరైన సమాదానాలు చెప్పి కుటుంబ సభ్యుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయించాలని సూచించారు. బీసీగా గర్వపడుతూ బీసీగా పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. బీసీ జనసంఖ్య తెలిస్తేనే బీసీల హక్కులు దక్కుతాయని, అందువల్ల గణాంకాలే బీసీలకు విద్య, ద్యోగ, ఉపాధి, రిజర్వేషన్, సంక్షేమానికి పునాది అవుతాయని అన్నారు. సర్వేలో పాల్గొని బీసీల హక్కులను బలపర్చాలని ఆయన పిలుపునిచ్చారు.



## డంపింగ్ యార్డ్ దుర్గంధం నుండి ప్రజలను కాపాడండి

### అధికారులకు, ప్రజాప్రతినిధులకు నాయకులు విజ్ఞప్తి

నాగారం, మే 22:-(వాయిస్ టుడే) గ్రేటర్ హైదరాబాద్ 5వ డివిజన్ నాగారం పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను పలువురు రాజకీయ పార్టీలకు చెందిన వారు మల్కాజిగిరి కార్పొరేషన్ కమీషనర్ వినయకృష్ణారెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డిలకు జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. శుక్రవారం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించే దిశగా కమీషనర్, ఎంపి, ఎమ్మెల్యేలు సందర్శించారు ఈ సందర్భంగా వారికి యార్డ్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, బీజేపీ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, బీజేపీ నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామక్క రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండారి మల్లేష్ యాదవ్, అన్నం రాజు సురేష్, పంగ హరిబాబు, బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్, విఘ్నేష్, కిషోర్, రాజు, రవి, హాజరై వారి దృష్టికి తీసుకెళ్లి తీవ్రతని వివరించడం జరిగింది. జవహర్ నగర్ నాగారానికి అత్యంత సమీపంలో ఉండటంతో డంపింగ్ యార్డ్ ప్రభావం నాగారం ప్రజలపై తీవ్రంగా పడుతోందని , స్థానిక ప్రజల ఆరోగ్య సమస్యలు, నీటి కాలుష్యం వంటి అనేక సమస్యలను వివరించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.



## వీఎన్ఆర్ సర్కిల్లో స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావుకు ఘన నివాళులు

కూకట్పల్లి : మే 22(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి సందర్భంగా గురువారం కూకట్పల్లి వివేకానంద నగర్ కాలనీలోని వీఎన్ఆర్ సర్కిల్ వద్ద ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వర్గీయ నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, స్వర్గీయ నర్సింగరావు ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలందించారని, రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమతో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని యువత సమాజ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, అభిమానులు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావుకు ఘన నివాళులు అర్పించారు.

# పిసిసి ప్రెసిడెంట్పై వ్యతిరేక కథనాలు బిగ్ టీవీ ఛానల్ మానుకోవాలి: వి హనుమంతరావు

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బిగ్ టీవీ చేస్తున్న వ్యతిరేక కథనాలు, ఆరోపణలు మానుకోవాలని వి హనుమంతరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ... ఒక పార్టీ ప్రెసిడెంట్ ని అవమానించడం మంచిది కాదని, ఆయనపై ఏవైనా అలివేషన్స్ ఉంటే డైరెక్ట్ గా అడిగితే బాగుంటుంది కానీ ఇలాంటి ఆరోపణలు చేయడం, దిగజారుడుతనమైననని అది బిగ్ టీవీకి మంచిది కాదనీ అన్నారు. దేశం కోసం స్వాతంత్రం కోసం జైలుకెళ్లిన ఎంతో మంది నాయకులు కాంగ్రెస్ వారిని అలాంటి చరిత్ర కలిగిన కాంగ్రెస్ వారిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మీడియాపై తమకు విశ్వాసం ఉందని అన్నారు. ఇలాంటి ఆరోపణలపై మీడియా చైర్మెన్ స్పందించి ఎంక్వయిరీ చేయాలని



సూచిస్తున్నామన్నారు. పిఏం లాంటివారే కాంగ్రెస్కు సూచనలు ఇస్తుంటే, పనిగట్టుకుని కాంగ్రెస్ వారిని నిందించడం వెనకాల ఎవరున్నారో తెలపాలన్నారు, ఏ రాజకీయ పార్టీలు ఉన్నాయో బయటపెట్టాలన్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు, డ్రగ్స్ గంజాయి లాంటి వాటిపై చర్చలు పెట్టాలి గాని, పనికిమాలిన ఆరోపణలు చేయకూడదన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుని అవమానిస్తే కాంగ్రెస్ పార్టీని అవమానించినట్లేనన్నారు. నిజమైన చిత్తశుద్ధి ఉన్నవారైతే మహేష్ కుమార్ గౌడ్ ను అడగాలి కానీ ఇంత దిగజారకూడదన్నారు. గతంలో ఇలాగే కాంగ్రెస్ బిసి నాయకులపై అగ్రకులాల వారు అసత్య ఆరోపణలు చేశారనీ అన్నారు. ప్రజలకు తెలుసు కాబట్టే కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారని చెప్పారు. తిరిగి మళ్లీ బీసీలపై పెద్ద కుట్ర జరుగుతోందని, ఏ పార్టీ చేస్తుందో బిగ్ టీవీ యాజమాన్యం చెప్పాలన్నారు. ఎవరైనా తప్పులు చేస్తే రాయండి కానీ సొంత స్టోరీలు చెప్పొద్దని, మీడియా ఇలాంటి తప్పులు చేయొద్దని కోరారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆత్మ అభిమానాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదన్నారు.

## వాటర్‌వర్క్స్‌లో విధులు నిర్వాహించే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనేపరిష్కరించాలి

### యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): వాటర్ వర్క్స్ లో విధులు నిర్వహించే ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ బి ఆర్ టి యు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కార్మికులకు నేల 1 వ తేదీ న జీతాలు ఇవ్వాలన్నారు. ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి బోర్డ్ నుండి నెరుగా జీతాలు చెల్లించాలన్నారు. కార్మికులందరికి రేయిన్ కోట్ లు, కాప్స్, సివరేజ్ కార్మికులకు పని ముట్లు, మీటర్ రీడర్స్ ని అవుట్ సోర్సింగ్ కిందికి మార్చి కేటగిరి 2 లోకి మార్చి ఉద్యోగ భద్రత ఇప్పించాలన్నారు. తోటి కార్మికులకు జీవో 60 అమలు చేయాలన్నారు. వెంటనే పిఆర్సి ఇచ్చి అమలు చేయాలన్నారు. సివరేజీ కార్మికులకు గత సీఎం కేసీఆర్ ఇచ్చిన మే డే కానుకను ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జలమండలి కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని తేలిపారు. గత 2 సంవత్సరాలుగా ఇబ్బందులకు ఖాళీ పోస్ట్ లు నింపకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు.

## బకారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సంగపాక వెంకట్





సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ముషీరాబాద్ నియోజకవర్గంలోని బకారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సంగపాక వెంకట్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ను కలిసి తనకు ఈ బాధ్యతను కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంగపాక వెంకట్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ, హైదరాబాద్ జిల్లా ఎన్ఎస్‌యూఐ జనరల్ సెక్రటరీగా, అనంతరం ముషీరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికృషి చేసినట్లు తెలిపారు. పార్టీ తన సేవలను గుర్తించి బకారం డివిజన్ అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఈ నియామకానికి సహకరించిన మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్ సీనియర్ నాయకులు జాఫేర్, కృష్ణ, వరప్రసాద్, వంశీ పలువురునాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా డి రమేష్, బాపూజీ నగర్ డివిజన్ అధ్యక్షునిగా సల్లనరేంద్రబాబు తోపాటుగా వివిధ డివిజన్ల లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులనుపలువురు నాయకులు కార్యకర్తలు కలిసి ఘనంగాసన్మానించారు.




## ప్రభుత్వం సెంట్రింగ్ రేట్లు ను వెంటనే పెంచాలి

### గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇనుము ధరలు విపరీతంగా పెరిగిపోవడం మూలంగా సెంట్రింగ్ సరుకుల రేట్లు కూడా పెరిగి సెంట్రింగ్ కాంటాక్ట్స్ కు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని దీంతో తమ కుటుంబాలు వీధిన పడవలసి వస్తుందని సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు పి. కృష్ణ పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకుగ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంటాక్ట్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పి. కృష్ణ, చైర్మన్ ఎస్ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి చంద్ పాషా ఆర్గనైజింగ్ సెక్రటరీలు బి కనకరాజ్ గౌడ్ మహమ్మద్ అహ్మద్ లు నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో ఎన్నో వ్యాయా ప్రయాసల కోర్చి, వివిధ రాష్ట్రాల నుంచి వర్కర్లను తీసుకువచ్చి పనిచేస్తే రూపాయి లాభం లేకపోగా నష్టం వాటిల్లుతుందని , దీంతో సాఫీగా సాగిపోయే తమ కుటుంబాలు వీధిన పడాల్సి వస్తుందని అన్నారు. నిర్మాణ రంగంలో నిరక్షరాశులకు కూడా ఉపాధి కల్పిస్తున్నటువంటి తమకు ప్రభుత్వ నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సెంట్రింగ్ ధరలను చదరపు అడుగుకి 51 రూపాయలుగా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుండి శాశ్వత గుర్తింపు కార్డు, ఈఎస్ఐ ఆస్పత్రి వైద్య సదుపాయం కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ప్రతినెల 3000 పెన్షన్, ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుండి ప్రభుత్వం వారు చెల్లించే నష్టపరిహారాన్ని 20 లక్షలకు పెంచాలని కోరారు.

తమ లాంటి నిరుద్యోగులకు ప్రభుత్వం నాక్ ద్వారా శిక్షణ ఇచ్చి సెంట్రింగ్ మెటీరియల్ కొనుగోలు చేయుటకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎండను సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో పాల్గొన్న కార్మికులకు బోరబండ సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ మన్సూర్ ఉచిత భోజన మంచినీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, మిర్జా చౌక్ బేగ్, పాల్గుణ రావు, రుక్మాంగద రావు రుక్మాంగధ రావు, సెంట్రింగ్ కార్మికులు బి అంజయ్య వీరేష్ యాదవ్ మొహమ్మద్ ఫక్రుద్దీన్, చారి మమ్మ జాబి షేక్ ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం అధికారుల బాధ్యత

### ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

### ఆదం సంతోష్ కుమార్




సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం అధికారుల బాధ్యత అని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేయకుండా, పక్షపాతం లేకుండా పనిచేయాలని సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ మంగతాయారు ఆధ్వర్యంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అదం సంతోష్ కుమార్ పాల్గొని నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనుల పై అధికారులతో చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎనిమిది డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తమ ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ తర్వాత అధికారుల పరిధుల పై ప్రజలు, నాయకులకు అవగాహన కల్పించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

#### ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలి

ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా కూల్చివేయడం వల్ల పేద విద్యార్థుల విద్యకు అంతరాయం కలిగిందని ఆదం సంతోష్ కుమార్ ఆరోపించారు. దశల వారీగా నిర్మాణ పనులు చేపట్టి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు. పాఠశాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించిన ఆయన, ప్రజల సమస్యల పై స్పందించకుండా కనీస బాధ్యతలు నిర్వర్తించని ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని అదం సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



## అక్రమంగా స్పా, మసాజ్ సెంటర్లను నిర్వహిస్తే కఠిన చర్యలు

### డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): అక్రమంగా నిర్వహిస్తున్న స్పా అండ్ మసాజ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్పా అండ్ మసాజ్ సెంటర్లలో అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. హబ్సిగూడ లోని పలు స్పా సెంటర్ల లలో డిసిపి రక్షిత కృష్ణమూర్తి, ఓయూ ఏసీపి జగన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్పా సెంటర్ లు నిబంధనల ప్రకారం నడుస్తు న్నాయా లేదా అని ఆరాతీశారు. ప్రతి మసాజ్ సెంటర్‌లో పనిచేసే సిబ్బందికి తగిన సర్టిఫికెట్స్ కలిగి ఉండాలన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే సెంటర్లను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని డీసీపీ స్పష్టం చేశారు.

## రూ.6 కోట్ల విలువైన గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్ట్

శంషాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. బ్యాంకాక్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రయాణికుడ్ని తనిఖీ చేయగా.. అతని లాగేజీ బ్యాగ్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ.6 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. గంజాయిని స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

#### నకిలీ వీసాతో పట్టుబడిన నిందితుడు

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నకిలీ వీసాతో ఓ వ్యక్తి పట్టుబడ్డాడు. నకిలీ వీసాతో రసల్ అల్ ఖైమా అనే నగరానికి వెళ్లేందుకు వచ్చిన ప్రయాణికుడ్ని గుర్తించిన ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడ్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించారు.

## గీతంలో వినూత్న మార్గదర్శన కార్యక్రమం

### విద్యార్థుల సాధికారతే లక్ష్యంగా ప్రారంభించిన టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ




పటాన్ చేరు (వాయిస్ టుడే) : అర్థవంతమైన మార్గదర్శనం, సలహాల ద్వారా విద్యార్థులకు సాధికారత కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఒక వినూత్న విద్యార్థి మార్గదర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గీతం వృత్తిపరమైన సలహాల కేంద్రంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ దీనికోసం ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు తమ విద్య, వృత్తి, వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవడంలో సహాయ పడటానికి 'టాక్ టైమ్' పేరుతో ఒక ప్రత్యేకమైన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ మాథ్యూ 2026 మే 11 నుంచి డిసెంబరు 31 మధ్య కాలంలో, ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుంచి 5.30 గంటల వరకు సమయాన్ని కేటాయిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు 15 నిమిషాల చొప్పున వ్యక్తిగత సంభాషణకు (నేరుగా మాట్లాడటం) ఆమె అవకాశం కల్పిస్తున్నారు. శని, ఆదివారాలు మినహా, మిగిలిన అన్ని పనిదినాలలో ఈ సెషన్లు అందుబాటులో ఉంటున్నాయి. నైపుణ్యాభివృద్ధి–పరిశ్రమ సంసిద్ధత, వృత్తి మార్గదర్శనం–మార్గాలు, మార్గదర్శకత్వం–వృత్తిపరమైన అభివృద్ధి, అభిప్రాయాలు–ఆందోళనలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి విద్యార్థులకు సౌకర్యవంతమైన, బహిరంగ వేదికను అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మార్గనిర్దేశం కోరడానికి, సహాయక వాతావరణంలో నిర్మాణాత్మక సలహాలను పొందడాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని డాక్టర్ రోజీనా మాథ్యూ వివరిస్తూ, విద్యార్థులు తమ ఆలోచనలను బహిరంగంగా పంచుకోవడానికి, ముఖ్యమైన నిర్ణయాలపై స్పష్టత పొందడానికి, వ్యక్తపరచడానికి సంకోచించిన ఆలోచనలను చర్చించడానికి, వారి విద్యా, వృత్తిపరమైన ఎదుగుదలను ప్రభావితం చేసే సవాళ్లపై కొత్త దృక్కోణాలను పొందడానికి వీలుగా నిజమైన, అర్థవంతమైన సంభాషణలను సృష్టించడం ఈ టాక్ టైమ్ కార్యక్రమ ఉద్దేశ్యమని చెప్పారు. స్లాట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున, విద్యార్థులు తమ వంతుగా సమయాన్ని పొందేటప్పుడు స్పష్టమైన చర్చాంశాలతో సిద్ధంగా రావాలని, అవకాశాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, సార్థకమైన సంభాషణను చేయాలని ఆమె స్పష్టీకరించారు. విద్యార్థులతో తాను పంచుకున్న క్యూఆర్ కోడ్ లేదా వెబ్ లింక్ ద్వారా అపాయింట్ మెంట్లను రిజర్వు చేసుకోవాలని డాక్టర్ రోజీనా సూచించారు.

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

### ఆర్థిక లావాదేవీలపై విచారణ చేపట్టాలి

### డివైఎఫ్ఐ హైద్రాబాద్ నగర కార్యదర్శి ఎండీ. జావీద్

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రికెట్ అసోసియేషన్ (టి సి ఎ) ప్రతినిధులు చేసిన ఆరోపణలు అత్యంత సంచలనాత్మకమైనవని, కేవలం 20 వేల విలువైన టికెట్ల వ్యవహారం కోట్ల రూపాయల అవినీతి దందాలకు దారితీసిందని వారు వెల్లడించడం రాష్ట్ర క్రీడా రంగంలో నెలకొన్న దుర్వ్యవస్థను బహిర్గతం చేస్తోందనీ, వెంటనే ప్రభుత్వం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరపాలనీ, ఆర్థిక లావాదేవీల పై విచారణ చేపట్టాలని డివైఎఫ్ఐ హైద్రాబాద్ నగర కార్యదర్శి ఎండీ. జావీద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, సామాన్య అభిమానులకు టికెట్లు అందకుండా మధ్యవర్తుల ద్వారా అధిక ధరలకు విక్రయించడం, ప్రభావశీల వర్గాలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం వంటి ఆరోపణలు ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలన్నారు . క్రీడలను అభివృద్ధి చేయాల్సిన సంస్థలు కొంతమంది అవినీతి వ్యక్తుల చేతుల్లో వ్యాపార కేంద్రాలుగా మారడం అత్యంత దురదృష్టకరమన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం, హెచ్సిఎ లో ఆర్థిక అక్రమాలు, నిధుల దుర్వినియోగం, పరిపాలనా లోపాలు, క్రికెట్ ఎంపికల్లో అన్యాయం, జిల్లా స్థాయి క్రీడాకారుల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతున్నాయని ఆరోపణలు వచ్చాయన్నారు . స్థానిక యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పించాల్సిన సంస్థలో లాబీయింగ్, డబ్బు, రాజకీయ ప్రభావం పెరగడం వల్ల నిజమైన ప్రతిభ వెలుగులోకి రావడం లేదని ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న అంశాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకొని, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన అన్ని ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని, అవినీతికి పాల్పడిన అధికారులు, మధ్యవర్తులు, బ్లాక్ మార్కెట్ ముఠాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. క్రీడా సంఘాలు యువత భవిష్యత్తును నిర్మించాల్సిన వేదికలు కావాలి గానీ, అవినీతి దందాలకు అడ్డాలుగా మారకూడదన్నారు . ప్రతిభకు బదులు డబ్బు, పరిచయాలు, ప్రభావం ఆధారంగా వ్యవస్థ నడిస్తే భవిష్యత్ తరాల క్రీడా సంస్కృతి పూర్తిగా నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన అవినీతిపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని, ఐపీఎల్ టికెట్ బ్లాక్ మార్కెట్ మరియు ఆర్థిక అక్రమాల్లో పాల్గొన్న అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని, టికెట్ విక్రయాల్లో పూర్తి పారదర్శక విధానం అమలు చేయాలని, స్థానిక యువ క్రికెటర్లకు న్యాయం జరిగేలా పారదర్శక ఎంపిక విధానం తీసుకురావాలని, క్రీడా సంఘాలను అవినీతి, దందా రాజకీయాల నుండి కాపాడాలని, క్రీడలను ప్రజల హక్కుగా, యువత భవిష్యత్తుగా చూడాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

# కనీస వేతనాల పెంపులో పారదర్శకత లేదు

**పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు**

**స్కీమ్ వర్కర్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి**

**ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ,వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత,పారదర్శకత లేవని ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచలేదని పేర్కొంటూ ఒక ప్రకటన విడుదలచేశారు. కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను పట్టించుకోకుండా వేతనాల పెంపు కోసం క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి దేశానికి ఆదర్శంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ ఆచరణలో చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. కనీస వేతనాల పెంపులో కరువు భత్యం అంశాన్ని ప్రస్తావించకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు కేటగిరీలలో అన్ స్కిల్డ్ కార్మికులకు 16 వేలు, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.17 వేలు,స్కిల్డ్ కార్మికులకు 18,500,హై స్కిల్డ్ కార్మికులకు 20 వేల రూపాయల వేతనాలు నిర్ణయించినట్లు సీఎం ప్రకటించారని తెలిపారు. అయితే అన్ స్కిల్డ్ కార్మికులు మినహా మిగతా వర్గాలకు ఇప్పటికే అందుతున్న వేతనాలతో పోలిస్తే పెద్దగా పెరుగుదల లేదన్నారు.

కాంట్రాక్ట్ లేబర్ జీవో 11 ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే కార్మికులు రూ.13,098 నుంచి రూ.23,683 వరకు వేతనాలు పొందుతున్నారని పేర్కొన్నారు. జీవో 4లో స్కిల్డ్ కార్మికునికి రూ.19,572 ఉండగా ప్రస్తుతం ప్రకటించిన వేతనం రూ.18,500 మాత్రమేనని, గతంతో పోలిస్తే రూ.1,072 తగ్గిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కనీస వేతనాల సలహా మండలి బోర్డు అన్ స్కిల్డ్ కార్మికుడికి రూ.18,009 కనీస వేతనం,ప్రతి పాయింట్‌కు రూ.12 కరువు భత్యం సిఫార్సు చేసిందని గుర్తు చేశారు. 2021 జూన్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు జీవోలు జారీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి గెజిట్ విడుదల చేయలేదన్నారు. మున్సిపల్ కార్మికులకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం రూ.14,600 నుంచి రూ.22,000 వరకు వేతనాలు పెంచిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన వేతనాల్లో ఎలాంటి ప్రమాణాలు పాటించలేదని ఆరోపించారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం డాక్టర్ అట్రాయి ఫార్ములా ఆధారంగా లెక్కిస్తే కనీస వేతనం నెలకు రూ.32 వేల వరకు ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సూచిస్తోందని అన్నారు. దేశంలోని కార్మిక సంఘాలు కనీసం రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రూ.24 వేల కనీస వేతనం ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చిందని విమర్శించారు. రాష్ట్రంలో అంగన్వాడీ, ఆశా, ఎన్ఆర్ఈజీఎస్, ఎన్ఆర్‌హెచ్ఎం, సర్వ శిక్ష అభియాన్ తదితర పథకాల కింద మూడు లక్షలకు పైగా స్కీమ్ వర్కర్లు పనిచేస్తున్నారని..వీరిని ఏ కేటగిరీలోకి తీసుకువస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న వేతనాల కంటే తక్కువగా ఉన్న వేతన సవరణలను పునఃసమీక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## దీపపు స్తంభంపై ప్రాచీన శిలాశాసనం గుర్తింపు



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 22: నిర్మల్ జిల్లా కేంద్రానికి సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాచీన గ్రామం వద్యాల్‌లో అరుదైన ప్రాచీన శిలాశాసనాలను గుర్తించినట్లు ప్రముఖ కవి చరిత్ర పరిశోధకుడు ఐతీ తుమ్మల దేవరావ్ తెలిపారు. గ్రామానికి పశ్చిమ దిక్కున ఉన్న ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలోని హనుమాన్ ఆలయ సమీపంలో నాలుగు అడుగుల ఎత్తైన దీపపు స్తంభంపై చెక్కబడిన దాన శాసనాన్ని, అదేవిధంగా మరో రెండు లఘు శాసనాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఇసుకరాయిపై చెక్కబడిన ఈ శాసనం కాలగర్భంలో దెబ్బతినడంతో అక్షరాలు కొంత అస్పష్టంగా మారాయి. అయినప్పటికీ, శాసనంలోని అక్షరాల గుండ్రటి వంపులు, లిపి శైలి ఆధారంగా ఇది మధ్యయుగపు తెలుగు-కన్నడ లిపికి చెందినదిగా గుర్తించవచ్చని తెలిపారు. శాసనం ప్రారంభంలో "స్వస్తి శ్రీ" అనే శుభకర పదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ఇది ఒక దాన శాసనంగా భావిస్తున్నామని చెప్పారు. పూర్తి పాఠం వెలుగులోకి రావడానికి మరింత శాస్త్రీయ పరిశోధన అవసరమని అభిప్రాయపడ్డారు. పూర్వకాలంలో గ్రామ పరిసర ప్రాంతాల్లో, బాటసారులు ప్రయాణించే మార్గాల వద్ద, పొలాల సమీపంలో మరియు ఆలయ ప్రాంగణాల్లో రాత్రివేళల్లో వెలుతురు కోసం దీపపు స్తంభాలను ఏర్పాటు చేసి, వాటిలో నూనెతో ప్రమిదలను వెలిగించే సంప్రదాయం ఉండేదని వివరించారు. ఈ దీపపు స్తంభంపై కనిపిస్తున్న శాసనం సుమారు 11వ శతాబ్దం నుండి 15వ శతాబ్దం మధ్యకాలానికి చెందినదై ఉండవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా, మరో రాయిపై కనిపించిన అస్పష్ట శాసనంలోని అక్షరాలు దేవనాగరి లిపిని పోలి ఉన్నాయని తెలిపారు. గ్రామదేవతకు సంబంధించిన శిలపై సింధూరం పూయబడటం వల్ల పూర్తి శాసనాన్ని స్పష్టంగా చదవడం సాధ్యపడలేదన్నారు. ఇదే ఆలయ ప్రాంగణంలో మరో లఘు శాసనాన్ని కూడా గుర్తించినట్లు చెప్పారు. ఈ మూడు శాసనాలు కళ్యాణి చాళుక్యుల కాలం నుండి కాకతీయుల మధ్యయుగ కాలానికి చెందినవిగా భావిస్తున్నామని డాక్టర్ తుమ్మల దేవరావు పేర్కొన్నారు. ఇప్పటివరకు నిర్మల్ జిల్లాలో మొత్తం 18 శాసనాలను వెలుగులోకి తీసుకువచ్చి వాటిపై పరిశోధనలు నిర్వహించినట్లు తెలిపారు. తెలుగు-కన్నడ, దేవనాగరి లిపుల్లో లభిస్తున్న ఈ శాసనాలు జిల్లా చరిత్రను, సంస్కృతిని, నాగరికత వైభవాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని అన్నారు.ప్రతి గ్రామం తనదైన చరిత్రను, పురావాస్తు సంపదను కలిగిఉందని అన్నారు ఈ క్షేత్ర పర్యటనలో తుమ్మల దేవరావ్ తో పాటు అబ్బడి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 22: నిర్మల్ జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం, యూనియన్ యొక్క ముఖ్య ఆశయమని టీయూడబ్ల్యూజే (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య స్పష్టం చేశారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డి పి ర్ ఓ) విష్ణువర్ధన్, యూనియన్ నాయకత్వ ఆధ్వర్యంలో జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

మొదటి విడత జాబితాలో (ఫస్ట్ లిస్ట్) కార్డులు రాని జర్నలిస్టులు ఎవరూ అధైర్యపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు పేర్కొన్నారు. వారం రోజుల్లోనే ప్రత్యేకంగా మరో సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, మిగిలిన అర్హులైన వారికి రెండో విడత జాబితా (సెకండ్ లిస్ట్) ద్వారా కార్డుల ఇప్పించడం జరుగుతుందన్నారు. కొందరి కార్డులను సాంకేతిక కారణాల వల్ల ప్రస్తుతం పెండింగ్‌లో పెట్టడం జరిగిందని, అంతేకాని ఎవరికీ అన్యాయం జరగదని తెలిపారు. ప్రభుత్వంపై యూనియన్ నిరంతరం ఒత్తిడి తీసుకువచ్చి, నిబంధనల్లో తగిన మార్పులు చేయిస్తూ అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు దక్కేలా విజయం సాధించిందని వారు గుర్తుచేశారు. మొదటి జాబితాలో పేరు లేని మిత్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రెండో జాబితాలో కచ్చితంగా అర్హులైన వారికి కార్డుల పంపిణీ జరుగుతుందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య, ఉపాధ్యక్షులు జల్ల మనోజ్, సభ్యులు డిఎస్ మధు, ప్రసాద్, ఈ సందర్భంగా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే నాయినిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

**రాజకీయ లబ్ధి కోసం విగ్రహాల పేరుతో డ్రామాలు**

**కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలనే కుట్రలు ఫలించవు**

**రెడీమేడ్ విగ్రహాలతో రాజకీయ నాటకాలు తెరలేపుతున్నారు**

**కుడా చైర్మన్, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల**




హనుమకొండ (వాయిస్ టుడే) : బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై అవాస్తవాలు, నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించబోదని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఖఖణూ) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డదారిలో గెలిచిన నాయకుడు నాయిని కాదని,ప్రజల ఆశీస్సులతో గెలిచి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ఆలయ వ్యవహారాలకు సంబంధం లేని ఎమ్మెల్యేను ఉద్దేశపూర్వకంగా వివాదాల్లోకి లాగడం రాజకీయ కుట్రలో భాగమని విమర్శించారు. విగ్రహాల పేరుతో రాజకీయ పబ్బం గడపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిజంగా పురాతన విగ్రహాలు బయటపడితే దేవాదాయ శాఖ,పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు.

ప్రభుత్వ భూములను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తుంటే..కొందరు రెడీమేడ్ విగ్రహాలను తీసుకొచ్చి రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించిన ఆయన కేటీఆర్ సర్వేల్లో గ్రాఫ్ పడిపోవడంతో కొత్త డ్రామాలకు శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు. నగరంలోని ఖాళీ స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. శాయంపేట హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సొంత ఖర్చులతో నిధులు అందించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే నాయిని భక్తి,నిబద్ధత ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. మొత్తం ఆలయ వ్యవహారంలో నిజమైన హనుమాన్ భక్తుడు ఒక్కరే ఉన్నారని..మిగతా హడావుడి అంతా బీఆర్ఎస్ నేతల రాజకీయ ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు. రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి,వాటికి సంబంధించి సొంత పార్టీ నేతలే డబ్బులు పంపిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు చెత్త రాజకీయ సందేశాలు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని దెబ్బతీయాలని చేసే ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు.



## కొత్త పింఛన్లపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 22 ఎనిర్మల్: జూన్ 2 నుండి తెలంగాణలో ఉన్నటువంటి వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు, నూతన పెన్షన్లను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషమే కానీ నూతన పింఛన్లకు సంబంధించి విధి విధానాలను కూడా రేపు జరగబోయే తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ద్వారా రాష్ట్ర ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు శుక్రవారం ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న పాత పెన్షన్ల స్పెషల్ డ్రైవ్ (ఎఫ్ ఆర్.ఎస్) కేంద్రాలకు నూతన పింఛన్లకు సంబంధించి ప్రజలు వెళ్లి అధికారులు అడగగా ప్రస్తుతం కొత్త పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి ఆదేశాలు ఇంకా అందలేదని ప్రస్తుతం పాత పింఛన్లకు సంబంధించి (ఎఫ్ ఆర్ ఎస్) ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమం మాత్రమే నడుస్తుందని అధికారులు ప్రజలతో చెబుతున్నారని ఆయన అన్నారు తక్షణమే ఈ నూతన పింఛన్లపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటణ చేస్తే ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి ముగింపు పలికినట్లు ఉంటుందని ఆయన అన్నారు ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో 60 శాతానికి పైగా బీసీ జనాభా అనే ఉందని బీసీ జాతికి చెందినటువంటి వికలాంగులకు వృద్ధులకు విత్తంతువులకు అందరికీ కూడా పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మరకంటి జీవన్, జిల్లా కో.కన్వీనర్ కొత్తూరు కిషన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ కలెక్టరేట్లోలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 22: నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలోని అసమానతలను తొలగించడానికి జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని దళిత బాలికల కోసం నాటి నిజం కాలంలోనే 26 లలిత బాలికల పాఠశాలలను స్థాపించారని కలెక్టర్ కొనియాడారు. కుల వివక్షత నిర్మూలన మూఢనమ్మకాలపై చైతన్యం దేవదాసి వ్యవస్థ నిర్మూలన మద్యపాన నిషేధం బాలికల విద్యా వంటి అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా అదన కలెక్టర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



## వివోఏల నిరవధిక సమ్మె ఉద్యోగ భద్రత కై డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 22: నిర్మల్ జిల్లా బాసర మండలం సమాఖ్య కార్యాల యం ఎదుట వివోఏలు మైన డిమాండ్ల సాధన కోసం నిలవధిక సమ్మెకు దిగారు. గత 25 సంవత్సరాలుగా సెల్ఫ్ ఉద్యోగాలుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించడం లేదని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ఆ విధంగా వ్యక్తం చేశారు. బాసర మండలం వివో ఏ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి సాయి పవన్ సభ్యులు సుభద్ర శారద తదితరులు ఈ నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకు వెళుతున్న డి ఆర్ డి ఏ ఐకెపి వివో ఏ సిబ్బంది తమ డిమాండ్ల సాధనకై ఈ నిర్ణయం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వి వో ఏ సమ్మెలో పాల్గొన్నారు.



## రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే22: బిజెపి ఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతు గోస బిజెపి భరోసా పేరుతో సోమవారం నుండి ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి 80% శాతం వడ్లు కొంటామని చెబుతున్నారని కానీ వాస్తవానికి కేవలం 24% శాతం మాత్రమే ఉన్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం కొనలేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుకున్నారని వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఎక్కడికక్కడే నిలిచిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గోస పెడుతుందని మండిపడ్డారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం 23 మే 2026



## టిఆర్ఎస్‌లో చేరిన అప్ప గజేందర్ యాదవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 22 : కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పదవికి నిర్మల్ కు చెందిన అప్ప గజేందర్ యాదవ్ రాజీనామా చేశారు బోత్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు ఆధ్వర్యంలో ఆయన రాష్ట్ర సేన పార్టీలో చేరారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో బోత్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## వరి కొయ్యలకు నిప్పు పెట్టకండి

### రైతులకు ఎస్ఐ కృష్ణయ్య సూచన

మాద్గులపల్లి మే 22( వాయిస్ టుడే ) ఎండలు తీవ్రంగా ఉన్నందున పొలాలలో వరి కొయ్యలకు నిప్పు పెట్టినట్లయితే ఆస్తి, తోటలకు గృహాలకువివిధ రకాలుగా నష్టం తో పాటు ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని మాడుగుల పల్లి ఎస్ఐ కృష్ణయ్య రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఇటీవల గత రెండు రోజుల నుండి తమ పొలాల్లోని వరికొయ్యలకు రైతులు నిప్పంటించడం పట్ల పలువురు వాహనదారులు బాట చారులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కుక్కడం సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్, పోరెడ్డిగూడెం సర్పంచ్ సైదిరెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అబ్జర్వర్‌గా పొన్నమనేని బాలాజీ రావు నియామకం



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-22 వాయిస్ టుడే : మే ఇరవై నుండి,జూన్ ఇరవై వరకు నిర్వహించే జెండా పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పొ న్నమనేని బాలాజీ రావును పెద్దపల్లి జిల్లా జెండా పండుగ రాష్ట్ర అబ్జర్వర్ గా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు.ఈ సందర్భంగా పోన్నమనేని బాలాజీ రావు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర అబ్జర్వర్ గా నియామకం చేసినందుకు కల్వకుంట్ల కవితకు బాలాజీ రావు కృతజ్ఞతలు తెలిపారు. జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాలాజీ రావు రాష్ట్ర అబ్జర్వర్ నియామకం కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..



## గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం!

### రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు, బస్టాండ్లలో డాగ్స్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు.

### – సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-22 వాయిస్ టుడే : సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలలో తోపాటు రద్దీగా ఉండే ప్రదేశాలలో నార్కోటిక్ బృందం సుల్తానాబాద్ పోలీసులు సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ డాగ్ స్కాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించిన, అనంతరం సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ, గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించిన విక్రయించిన రవాణా చేపట్టిన తీవ్ర పరిణామాలు ఉంటాయని వాటిని ఎవరు సేవించవద్దని వాటికి దూరంగా ఉండాలని కాదని ఎవరైనా విక్రయించిన సేవించిన వివిధ పరీక్షల ద్వారా వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఎట్టి పరిస్థితిలో ఎవరిని ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. రైస్ మిల్లు ఇటుక బట్టి యజమానులు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎవరైనా గంజాయి మొక్కలను పెంచితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణానికి సహకరించాలని కోరారు. తనిఖీలలో ఎస్సై చంద్రకుమార్,అదనపు ఎస్సై అశోక్ రెడ్డి, నార్కోటిక్, డాగ్ స్క్వాడ్ బృందం తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## అప్రమత్తతో మంటలార్పిన గ్రామస్తులు

రాయికల్( వాయిస్ టుడే)బీ రాయికల్ మండలం ధర్మాజీ పేట్ గ్రామంలో పొలాలలో గడ్డిని కాల్చుటకు పెట్టిన మంటలు ఇండ్ల వరకు వ్యాపించడంతో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి మంటలను అర్పారు. మామిడి తోట లు పూర్తిగా మంటలకు ఆహుతి కాగ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిరిసేడులో 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' -

### సాగు ఖర్చులు తగ్గించుకోవాలని శాస్త్రవేత్తల పిలుపు



ఇల్లందకుంట మే 22 (వాయిస్ టుడే) : తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల యాక్షన్ ప్లాన్ (ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక)లో భాగంగా, ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో శుక్రవారం రోజు "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చర్చించి, ప్రస్తుత వానాకాలం సాగు సన్నద్ధతపై విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడుల కోసం మోతాదుకు మించి రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియాను వాడటం వల్ల సాగు ఖర్చు పెరగడమే కాకుండా నేల సారం దెబ్బతింటుందని హెచ్చరించారు. మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంచుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన సూచించారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:** పెట్టుబడి తగ్గింపు: తక్కువ యూరియా వాడకం మరియు అవసరం మేరకు మాత్రమే రసాయనాల వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవాలి.

నీటి పొదుపు: అందుబాటులో ఉన్న సాగు నీటిని పొదుపుగా వాడుతూ భావితరాలకు అందించాలి.

పంట మార్పిడి: స్థిరమైన ఆదాయం కోసం పంట మార్పిడి పద్ధతులను తప్పనిసరిగా పాటించాలి.

సేంద్రీయ సాగు: సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు సేంద్రీయ పద్ధతులపై మొగ్గు చూపాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి (ఇూ.ూ) ఎం. సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ ఏలేటి నిర్మల, వ్యవసాయ విస్తరణాధికారి (ఇూజుూ) మమత మరియు పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన వివిధ సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. నేరుగా శాస్త్రవేత్తలే తమ గ్రామానికి వచ్చి సలహాలు అందించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

ఝరాసంగం, మే 22 (వాయిస్ టుడే): జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం చిలికేపల్లి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో. ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, జహిరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి ప్రధాన అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నూతన గృహంలో ఆ కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిలీప్ కుమార్, మాజీ ఎంపిటిసి శకుంతలమ్మ, ఉపసర్పంచ్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### సర్పంచ్ పట్లోళ్ల విమలా శ్రీనివాస్ రెడ్డి

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

ఝరాసంగంమే 22 (వాయిస్ టుడే) : జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ విమలా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. సర్పంచ్ విమలా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఆమె కొనియాడారు. ఎస్సీ కాలనీ ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించి, మెరుగైన రాకపోకలు సాగించేందుకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు.




## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

జమ్మికుంట మే 22 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22,1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. 1906–1933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి,అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడు అలాంటి మహనీయుని జయంతిని అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమని తెలుపుతూ ఇలా జయంతిని వర్ధంతిలు జరుపుకోవడమే కాకుండా యువత వారి ఆశయాల్లో ముందుకుసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్స్ కొలుగురి సురేష్, కూతడి తిరుపతి, శీలం శ్రీనివాస్, చందా రాజు, మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ ఐ భాస్కర్, వాణి మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో దొంగతనం కేసు ఛేదించిన జమ్మికుంట పోలీసు లు

### 8 మంది నిందితుల అరెస్ట్ – నగదు, బంగారం, వాహనాల స్వాధీనం



జమ్మికుంట మే 22 (వాయిస్ టుడే) : కోరపల్లి గ్రామ రహదారిపై జరిగిన దోపిడీ ఘటనను జమ్మికుంట పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు హుజురాబాద్ ఏసీపీ వి. మాధవి తెలిపారు. గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. మే 20 రాత్రి కోరపల్లి గ్రామం వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం (టీఎస్ 08 యూడీ 5457)ను 11 మంది గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించారు. వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులపై దాడి చేసి, వారిని ఎఫ్‌సీఐ గోదాం సమీపంలోని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి బెదిరింపులకు పాల్పడ్డారు.

నిందితులు బాధితుల వద్ద నుంచి నగదు, అర తులం బంగారం ఉంగరం దోచుకోవడంతో పాటు ఫోన్‌పే ద్వారా సుమారు రూ.38 వేల వరకు బలవంతంగా వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మరో లక్ష రూపాయలు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ బాధితులను రైల్వే స్టేషన్ వైపు తీసుకెళ్తుండగా, వారు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. దీంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.

ఘటనపై సమాచారం అందుకున్న జమ్మికుంట పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. మే 21 ఉదయం సైదాబాద్ ఎక్స్‌రోడ్--కోరపల్లి ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.14 వేల నగదు, అర తులం బంగారం ఉంగరం, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో పల్లపు ఈశ్వర్ అలియాస్ బన్నీ, పల్లపు అశోక్, ఎలకపల్లి ప్రమోద్, చుక్కారపు అఖిలేష్, మొగుళ్ల రాకేష్, పల్లపు మహేష్ (మల్లయ్య కుమారుడు), పల్లపు మహేష్ (రాములు కుమారుడు), తప్పేలా వంశీ ఉన్నారని తెలిపారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరికొందరు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఏసీపీ మాధవి పేర్కొన్నారు.




## బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా రాజేష్ ఠాకూర్ నియామకం

జమ్మికుంట మే 22 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన రాజేష్ ఠాకూర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ రాష్ట్ర, జిల్లా అగ్రనాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌కి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్ కి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజుకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ.. అగ్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి మరియు ఎస్సీ సామాజికవర్గ సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్లు,మొక్కజొన్న పంటలను తక్షణం కొనుగోలు చేయాలి

నాణ్యమైన పంటలను సైతం బి గ్రేడ్‌గా మార్చి దోపిడి.తాలు,తరుగు పేరిట కొర్రీలు,కోతలు

ప్రభుత్వం ,దళారులు,ట్రేడర్లు కలిసి రైతును నిలువు దోపిడి చేస్తున్నారు.

కాంగ్రెస్ సర్కార్కు రైతులపై ఇంత కక్ష సాధింపు ఎందుకు ..?

ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే ..!!

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్,మే 22(వాయిస్ టుడే): వడ్లు,మొక్కజొన్న పంటలను తక్షణం కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిజెపి నిరసన,ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడం, ప్రారంభించిన మందకుడిగా కొనుగోళ్లు సాగడంతో రైతులు వారాల తరబడి మార్కెట్ యార్డులలో పడిగా గాపులు కాస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు,కొంతమంది అధికారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా నాణ్యమైన వడ్ల పంటను సైతం ఏ గ్రేడ్ నుండి బి గ్రేడ్ కు మార్చడం,తాలూ తరుగు పేరిట కోత విధించి రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లించకుండా,దళారులు,ట్రేడర్లు తక్కువ ధరకే రైతు పంటను కొనుగోలు చేస్తు రైతుల పొట్టగొడుతున్నారన్నారు.అహో రాత్రులు శ్రమించి చెమటోడ్చిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు కాంగ్రెస్ పాలనలోఅష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దళారులు,ట్రేడర్లు రైతును నిలువు దోపిడీ చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని,రైతులను దోచుకోండని కాంగ్రెస్ ప్రభుత్వమే దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నట్లు ఉందని,ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే అదే విషయాన్ని స్పష్టం చేస్తుందన్నారు. అసలు కాంగ్రెస్ సర్కార్కు రైతులపై ఇంత కక్ష సాధింపు ఎందుకు ? ఆయన ప్రశ్నించారు.జిల్లాలో ఐకెపి సెంటర్లలో,యార్డులలో ఉన్న వడ్లు, మొక్కజొన్న ప్రతి చివరి గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.కాంగ్రెస్ సర్కార్ కొనుగోలు కేంద్రాల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, ప్రధానంగా కొనుగోలు కేంద్రాలలో కూలీల కొరత,సంచుల కొరత, రవాణా వ్యవస్థ సక్రమంగా లేవని ఆయన విమర్శించారు.దీంతోనే రైతులు పంట కొనుగోళ్ల కోసం రోజుల తరబడి కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసే దయనీయ పరిస్థితి వచ్చిందన్నారు.రాష్ట్రాన్ని ఇప్పటికే ఆర్థికంగా దివాళా తీయించిన కాంగ్రెస్ ప్రభుత్వం,కావాలనే ఈ కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందనీ,దీని వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ముఖ్యంగా కొనుగోళ్లు ఆలస్యమైతే,వర్షాలకు తడిసిపోతాయనే భయంతో రైతులు తమ పంటను మద్దతు ధర కంటే తక్కువకే మిల్లర్లకు అమ్ముకుంటారనీ, తద్వారా రైతులకు ఇస్తామన్న రూ. 500 అదనపు బోనస్‌ను ఎగ్గొట్టవచ్చని ప్రభుత్వం కుతంత్రం చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు కంట కన్నీరు పెట్టిస్తుందన్నారు. రైతులు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితుల్లో లేరని,రైతుల ప్రయోజనాలను కాపాడటానికి భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో అలుపెరగని పోరాటం చేస్తుందని, వడ్లు,మొక్కజొన్న చివరి గింజ కొనే వరకు బీజేపీ విశ్రమించదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం వడ్లలో బి కేటగిరి దోపిడీని అరికట్టాలని,సంచులు,రవాణాలో అదనపు చార్జీలు రద్దు చేయాలని, రవాణా కోసం తగిన లారీలు ఏర్పాటు చేయాలని,తాలు,తరుగు దోపిడి అరికట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్,బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్,బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి,వైద రామానుజం,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ నాంపల్లి శ్రీనివాస్,పుప్పాల రఘు,గణపతి, దండు కొమురయ్య,కార్పొరేటర్లు బండ రమణారెడ్డి,బండారి వేణు, ఒంటెల సత్యనారాయణ,సోమిడి వేణు,తాటికొండ ప్రభావతి, మునీందర్,రవీందర్ బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ ,ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి,దొంతు రమేష్ ర్యాకం శ్రీనివాస్,తూర్పాటి రాజు,చింతం శ్రీనివాస్,కుంట తిరుపతి,జాడి బాల్ రెడ్డి,అవదుర్తి శ్రీనివాస్,బండారి గాయత్రి,పాదం శివరాజ్,తణుకు సాయి కృష్ణ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శశి,సంఘ నరేష్,సంకిటి శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ పటేల్, కచ్చకాయల రాజు,నాంపల్లి రమేష్ బిజెపి రాష్ట్ర జిల్లా,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికార పార్టీ నాయకులకు మట్టి తరలింపు, కమిషన్లపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు

మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కరీంనగర్,మే 22(వాయిస్ టుడే); జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 40శాతం వరి ధాన్యాన్ని కూడ ప్రభుత్వం కొనుగోలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ విమర్శించారు.జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాను వారి కార్యాలయంలో కలసి రైతులు ఎదురకొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో అవకతవకలు నెలకొని ఉన్నాయన్నారు.కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి,రామడుగు, గంగాధర మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలు,తూకాల్లో మోసాలను అరికట్టి,తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత 45 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత తీవ్రంగా ఉందన్నారు.

మట్టి తరలింపుపై ఉన్న శ్రద్ధ ధాన్యం కొనుగోళ్లపై పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యపు సంచులకు చెదలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రతి క్వింటాలు వడ్లకు ఏకంగా 10 కిలోల వరకు తరుగు పేరిట కట్ చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 'ఏ' గ్రేడ్‌గా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సైతం ఇప్పుడు 'బి' గ్రేడ్‌గా మారుస్తూ క్వింటాల్‌కు రూ.20 వరకు తగ్గిస్తున్నారని,అదనంగా 'తాలు' నెపంతో వడ్లను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు.లారీ యజమానులు ప్రతి బస్తాకు రెండు రూపాయల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారు మండిపడ్డారు.ఈ ప్రాంతంలో దాదాపు 60 శాతం వరిధాన్యం ఇంకా కేంద్రాల్లోనే మూలుగుతోందని, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు.వెంటనే మట్టి తరలింపు లారీలను నిలిపివేసి,ఆ లారీలను ధాన్యం రవాణాకు మళ్ళించి,యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని రవిశంకర్ జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,ఏనుగు రవీందర్ రెడ్డి,బారాస నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో ఆధునిక ఏబీసీ సెంటర్ ప్రారంభం

జంతు సంరక్షణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, మే 22(వాయిస్ టుడే): నగరంలో వీధి కుక్కల నియంత్రణ, జంతు సంక్షేమం మరియు ప్రజారోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు ఏబీసీ సెంటర్ కీలకంగా మారుతుందని తెలిపారు. జంతువులకు హాని కలగకుండా శాస్త్రీయ విధానంలో శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి వాటిని సంరక్షణతో విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. ప్రజల భద్రతతో పాటు జంతు సంక్షేమాన్ని సమానంగా కాపాడే విధంగా నగర పాలక సంస్థ చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ కేంద్రంలో శస్త్రచికిత్సలు,వ్యాక్సినేషన్,వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని మేయర్ వెల్లడించారు.జంతువుల పట్ల ప్రేమ, బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు,మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కమిషనర్ సువార్త ,కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు,వెటర్నరీ వైద్యులు, జంతు సంక్షేమ సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



కాజీపేట,వాయిస్ టుడే: పట్టణంలోని 47వ డివిజన్ లో గల బాలాజీనగర్ లో విద్యుత్ శాఖ అధికారులు స్థానికుల ఆధ్వర్యంలో శుక్రవారం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించారు. గత కొద్దిరోజులుగా బాలాజీనగర్ లో విద్యుత్ లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్న విషయం విద్యుత్ శాఖ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి మరియు ఏడిఈ శ్రీనివాస్ రెడ్డి ల దృష్టికి రావడంతో వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయాలని కాజీపేట అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు కాజీపేట ఏఈ చందూలాల్ ఆధ్వర్యంలో శుక్రవారం 100ఖఎ ట్రాన్స్‌ఫార్మర్ ను నిర్మించి అనంతరం స్థానికులతో కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ చందూలాల్ మాట్లాడుతూ పట్టణంలో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉన్న ప్రదేశాలను గుర్తించి తగుచర్యలు చేపడతామని,జరుగుతున్న మరమ్మతులలో ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ కాలనీ కమిటీ,స్థానికులు,లైన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,లైన్ మన్ రాము,సిబ్బంది పాల్గొన్నారు.



## వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏబిజిపి దేశవ్యాప్త ఉద్యమం

ఏబిజిపి నేతలు నాగమల్ల సురేష్, నలువాల రాజేందర్,సురభి శ్రీధర్

కరీంనగర్,మే 22(వాయిస్ టుడే): ఎంఆర్పి ప్రస్తుతం వినియోగదారుల రక్షణ సాధనం కాకుండా,మార్కెటింగ్,ధరల మోసం చేసే సాధనంగా మారిందని,మాక్సిమం రిటైల్ ప్రైస్ (ఎమ్మార్పీ)నియంత్రణ చట్టం తీసుకురావాలని,వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏబిజిపి దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్,జిల్లా అధ్యక్షులు నలువాల రాజేందర్,కార్యదర్శి సురభి శ్రీధర్ తెలిపారు. వినియోగదారులుకు జరుగుతున్న అన్యాయం,మోసాలపై ఏబిజిపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ద్వారా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీలు తమ ఇష్టానుసారం అత్యధిక ఎమ్మార్పీ పెట్టి తర్వాత భారీ డిస్కౌంట్లు ప్రకటించి వినియోగదారులను మోసం చేస్తున్నాయన్నారు.అసలు తయారీ ఖర్చుతో పోలిస్తే ధరలు అనేక రెట్లు పెంచుతున్నారని,ఆన్‌లైన్లో మాల్స్‌లో ఒకే వస్తువుకు విపరీత ధర తేడాలు ఉంటున్నాయన్నారు.వినియోగదారుడికి అసలు ధర,లాభం,సరైన విలువ గురించి స్పష్టత ఉండడం లేదన్నారు.అందుకే ఎబిజీపి వినియోగదారులను చైతన్యవంతులు చేయడానికి,మోసాలను అరికట్టడానికి దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధానంగా ఎం.ఆర్.పిపై గరిష్ట పరిమితి (సీలింగ్) నిర్ణయించే చట్టం తీసుకురావాలనీ, ఉత్పత్తిపై తయారీ ఖర్చు జీఎస్టీ చెల్లించిన మొదటి అమ్మకపు ధర తప్పనిసరిగా ముద్రించాలనీ,మోసపూరిత డిస్కౌంట్ లపై నిషేధం విధించాలనీ,ఎమ్మార్పీ దుర్వినియోగాన్ని నియంత్రించేందుకు స్వతంత్ర కమిషన్/అథారిటీ ఏర్పాటు చేయాలని, ఉల్లంఘనలకు కఠిన శిక్షలు విధించేలా చట్ట సవరణలు చేయాలనీ వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకు వెళ్లడానికి వినతిపత్రం సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# కరీంనగర్ అభివృద్ధికి రూ.840 కోట్ల భారీ నిధులు

బండి సంజయ్ కృషి వల్లే నిధులు మంజూరు

మీడియా సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్,మే 22(వాయిస్ టుడే): నగర చరిత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద కరీంనగర్ నగర అభివృద్ధికి రూ.840 కోట్ల భారీ నిధులను ఆమోదించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేయర్ మాట్లాడారు. ఈ నిధులు కరీంనగర్ నగర రూపురేఖలను పూర్తిగా మార్చబోతున్నాయని తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఆధునిక సౌకర్యాలతో వేగంగా అభివృద్ధి చెందే నగరంగా కరీంనగర్ నిలవబోతుందని పేర్కొన్నారు.మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు,ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు,జంక్షన్ అభివృద్ధి పనుల కోసం రూ.630 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు.వర్షాకాలంలో ప్రజలను ఇబ్బంది పెట్టే ముంపు సమస్యలను నివారించేందుకు డ్రెయిన్ల పునరుద్ధరణ,వరద నియంత్రణ పనుల కోసం రూ.130 కోట్లు కేటాయించారని వెల్లడించారు. అలాగే నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ కోసం రూ.80 కోట్లు ఆమోదించబడినట్లు తెలిపారు.తొలుత యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ లేకపోయినా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పట్టుదల వల్లే ఈ నిధులు సాధ్యమయ్యాయని మేయర్ పేర్కొన్నారు.కరీంనగర్ అభివృద్ధిపై ఆయనకు ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని కొనియాడారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి నగర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర అధికారుల బృందం ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి ప్రాజెక్టుల అవసరాన్ని గుర్తించిందని చెప్పారు.మోడల్ సిటీ"గా కరీంనగర్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి రూపాయిని పారదర్శకంగా, నాణ్యతతో వినియోగిస్తామని,ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరి సహకారం కావాలని కోరారు.వికసిత్ భారత్ వికసిత్ కరీంనగర్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొంటూ,ఇది కేవలం నిధుల మంజూరు మాత్రమే కాదని,కరీంనగర్ భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గొప్ప భరోసా అని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు చిత్రపటాలకు పాలాభిషేకంచేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గారు, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్

హైదరాబాద్
శనివారం 23 మే 2026



## యుసిఎఫ్ నిధులు మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు

**నిధులు మంజూరుకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,మే 22(వాయిస్ టుడే): అర్బన్ ఛాలెంజ్ ఫండ్ స్కీం లో భాగంగా కరీంనగర్ పట్టణ అభివృద్ధికి 840 కోట్ల రూపాయలు మంజూరైనందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి ద్వారా మంజూరుకి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ తో కలిసి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందని కరీంనగర్ పట్టణ అభివృద్ధికి 840 కోట్లు మంజూరు కావడం అందులో కేంద్ర ప్రభుత్వం వాటా పోను మిగితా 630 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటాతో పాటు హడ్కో నుండి రుణం తీసుకొని అదంతా కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించుకుంటూ కరీంనగర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అభినందించాల్సిన అవసరం ఉందన్నారు.గత స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా మిగిలిన 140 కోట్ల భాగస్వామ్యంలో 70 కోట్లు రాష్ట ప్రభుత్వ వాటా మంజూరు చేసిందని ప్రాజెక్ట్ ముగిసిపోవడంతో కేంద్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు ఇవ్వలేకపోయిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ డెబ్బై కోట్లతో మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ పార్కింగ్ వరదలు వచ్చినప్పుడు నిలిచే ప్రాంతాలలో పెద్ద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి వినియోగిస్తారని నరేందర్ రెడ్డి అన్నారు.యుసిఎఫ్ నిధుల వల్ల నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి సహరించండని ప్రధానికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కి లేఖలు ఇవ్వడం జరిగిందని అవ్వి కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైద్యుల అంజన్ కుమార్,కాంతలా జగన్ రెడ్డి,పాడిశేటి భూమయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి,గుండటి శ్రీనివాస రెడ్డి,పెద్దిగారి తిరుపతి, బషీర్,సుదర్శన్,హనీఫ్,జిల్కర రమేష్ పాల్గొన్నారు.



## కరీంనగర్ అభివృద్ధికి 840 కోట్లు మంజూరు

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు**

కరీంనగర్, మే 22(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం ?840 కోట్లు మంజూరు చేయడం పట్ల నగర అభివృద్ధికి కీలక అడుగులు పడుతయాని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ?840 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది.మొత్తం ?840 కోట్లలో 25 శాతం కేంద్ర ప్రభుత్వ వాటా,25 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా,50 శాతం హడ్కోద్వారా రుణం ఈ మొత్తం రుణంలో 75 శాతం యూ సి ఎఫ్ నిధులకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వడంతో ద్వారా కరీంనగర్ వేగంగా అభివృద్ధి చెందే దిశగా అడుగులు పడ్డాయి.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం,ఈరోజు ఈ అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికినట్లు తెలియజేశారు.ఈ నిధులతో కరీంనగర్‌లో రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు,ఫ్లైఓవర్లు,స్కైవేలు, డంప్‌యార్డ్,పార్కుల ఆధునికీకరణ తదితర మౌలిక సదుపాయాలు మరింత అభివృద్ధి చెందుతాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు గంట శ్రీనివాస్,జగన్ రెడ్డి,పార్వతుల మల్లేశం,చారగొండ బుచ్చిరెడ్డి,సరిల్లా ప్రసాద్,పటిశెట్టి భూమయ్య,ఆకుల ఉదయ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆర్జిపిఆర్ఎస్ అధ్యక్షులు మడుపు మోహన్,సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హైమద్ హుస్సేన్,ఈశ్వర్ గౌడ్, మొహమ్మద్ ఇమ్రాన్,అబ్దుల్ రెహమాన్,మహమ్మద్ అమీర్, ఇమ్రాన్‌ఘని,మామిడి తిరుపతిరెడ్డి,అరుణ్,సిరిపురం మనోజ్, కంకణాల అనిల్,రాజ్ కుమార్, వంగల విద్యాసాగర్,షాహిద్ ఖాన్,కొండ హరీష్ పాల్గొన్నారు.

## అర్బన్ చాలెంజ్ ఫండ్‌లో వరంగల్‌కు రూ.4,674 కోట్లు

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

**కేంద్రం ఆమోదంతో నగరాభివృద్ధికి భారీ ఊతం**

హనుమకొండ, (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అర్బన్ చాలెంజ్ ఫండ్ (ఖజఖీ) కింద వరంగల్ నగరానికి 4,674 కోట్ల రూపాయల భారీ నిధులు మంజూరైనట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. తెలంగాణకు ఆమోదమైన మూడు ప్రాజెక్టులకు మొత్తం 5,681 కోట్ల రూపాయలు కేటాయించగా అందులో అత్యధిక భాగం వరంగల్‌కే దక్కడం రాష్ట్ర ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నిధులతో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ,వరద నివారణ పనులు,పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు అమల్లోకి వస్తే వరంగల్ నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని,ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వద్ద సమర్థవంతంగా ప్రతిపాదనలు ఉంచి ఈ నిధులు సాధించిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పట్టణాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి ఫలితంగానే వరంగల్‌కు ఈ స్థాయి నిధులు లభించడం జరిగిందన్నారు.

# డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ప్రాణాలకు హానీ ఉంది

**శాశ్వత పరిష్కారం కోసం దశల వారీగా ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తాం**

**రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల వెల్లడి**



కరీంనగర్,మే 22(వాయిస్ టుడే): నగరంలోని కోతిరాంపూర్ లోగల డంపింగ్ యార్డు వల్ల నగర ప్రజలకు ప్రాణహాని ఉందని,డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం చూపని పాలకులపై దశల వారిగా ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఐ,సీపీఎం,సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్, బిఆర్ఎస్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గుడికందుల సత్యం,జంగిలి ఐలెందర్ యాదవ్,జిందం ప్రసాద్,కొక్కిరాల సత్యారావు వెల్లడించారు.కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ డంపింగ్ యార్డు సమస్యతో ప్రజలేదుకొంటున్న ఇబ్బందులు – శాశ్వత పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ పై సురేందర్ రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీకి నగరంలో అధికారం అప్పగిస్తే నెల రోజుల్లో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరిస్తామని బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు ప్రగల్బాలు పలికి, ఆ సమస్యను గాలికి వదిలేసారని, నగరానికి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ హుజరాబాద్ లో డంపింగ్ యార్డ్ పై ఉద్యమం చేస్తున్నారు తప్ప కరీంనగర్ లో ఎందుకు డంపింగ్ యార్డ్ తొలగించడం లేదో సమాధానం చెప్పాలన్నారు.కరీంనగర్ కు చెందిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇద్దరు కరీంనగర్ కు చెందినవారు ఉన్నప్పటికీ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పట్టించుకోవడం లేదని,రోజు డంపింగ్ యార్డ్ వద్ద రావణకాష్టం లాగా దట్టమైన పొగ మంటలు వస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాల గురించి పట్టించుకోవడంలేదని,ప్రధానంగా కోతి రాంపూర్ అల్కాపురి,లక్ష్మీ నగర్, కట్టారాంపూర్, హనుమాన్ నగర్, గణేష్ నగర్,హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, వృద్ధులు చిన్న పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అస్తమా ఉన్న వారి పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని అన్నారు.పేరుకే స్మార్ట్ సిటీ అని దుర్గంధం మాత్రం వెదజల్లుతుందని,కాలుష్యం కలుషితం అవుతుందని,సుదూర ప్రాంతాల నుండి కూడా చెత్త కోతి రాంపూర్ లోగల డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారని కాలుష్యం మరింత కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ తరలింపు పై,దీర్ఘ కాలిక పరిష్కారం కోసం,ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం ఐక్యంగా ప్రజల భాగస్వామ్యంతో పోరాటాలు నిర్వహిస్తామని,త్వరలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సురేందర్ రెడ్డి, సత్యం,ఐలేందర్ యాదవ్,ప్రసాద్, సత్యారావులు తెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ,సీపీఎం నగర కార్యదర్శులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గుడికందుల సత్యం,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్,సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్ జిల్లా నాయకులు జిందం ప్రసాద్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నగర అధ్యక్షులు కొక్కిరాల సత్యారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు,టేకుమల్ల సమ్మయ్య,కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ,కొట్టె అంజలి,బూడిద సదాశివ,నాయకులు బాకం ఆంజనేయులు,నాయిని సురేష్ పాల్గొన్నారు.



## వరి,మక్కల కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలి

తొర్రూరు, మే 22 వాయిస్ టుడే : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం తొర్రూరు లో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మరియు తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో పంటల కొనుగోలు లో రైతులు పడుతున్న ఇబ్బందులపై తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, పంటలు కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రెండు నెలలు కాలం పూర్తయినా కూడా కొనుగోలు చేయకపోవడం దారుణం అని, కొనుగోలు కేంద్రాల్లో తీవ్రంగా జాప్యం జరుగుతోంది అని,గన్నీసంచుల కొరత,హమాలీ కొరత , కారణంగా కాంటాలు వేయడం లేదని,కాంటాలు వేస్తే వాటిని తరలించడానికి లారీలు, ట్రాక్టర్ల కొరత ఉందని,తీరా మిల్లులకు తరలిస్తే వారు తాలు,తరుగు,తేమ పేరుతో ఐదు నుంచి పది కేజీల వరకు తీసేస్తూ రైతుల కష్టాలను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మక్కల కొనుగోలు కేంద్రాల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, చేతులు తడిపిన వారి మక్కలను కాంటాలు వేస్తూ డబ్బులు ఇవ్వని వారిని పక్కన పెడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని,ఈ సీజన్లో మొక్కజొన్న అధికంగా పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులు మక్కల కొనుగోలు పై సరైన అవగాహన , ప్రణాళిక లేకపోవడం వల్ల ఎక్కువ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం ,లారీలు ట్రాక్టర్ల ను అందుబాటులో ఉంచక పోవడం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోంది అని ,రైతులు తీవ్ర ఎండలతో కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి ఎలాంటి చలనం లేదు అని రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే కొనుగోలు కేంద్రాల్లో జాప్యాన్ని నివారించి యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, మంగళపల్లి యాకయ్య,మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, గుగులోత్ భాస్కర్ నాయక్,గంధం రాజు,నూకల నవీన్, గుండా సురేష్, కొండపల్లి శ్రీనువాస్,తాడిశెట్టి నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సమన్వయంతో ఖమ్మం జిల్లా అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ఖమ్మం మే-22:( వాయిస్ టుడే ): ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ పోక్సో కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ది అత్యుత్సాహం

**మేధావిగానే ఉండండి, అగ్రవర్ణ పార్టీలో బానిసగా మారొద్దు**

**బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



తిమ్మాపూర్,మే 22(వాయిస్ టుడే); బిఆర్ఎస్ పార్టీలో ఉనికి కోసం ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అతిగా ప్రవర్తిస్తున్నారని, ప్రధానంగా పోక్సో కేసు విషయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అతి ఉత్సాహం మితి మీరిపోయిందని, ఆయన చేస్తున్న వాదనలు,స్టేట్మెంట్స్ విచారణను ప్రభావితం చేసేలా ఉన్నాయని,ఇకనైనా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు,న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదైన సందర్భంగా భాధితుల కంటే ఎక్కువగా స్పందిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యవహార శైలిపై సుగుర్తి జగదీశ్వర చారి స్పందించి మాట్లాడారు.ఆర్ ఎస్ ప్రవీణ్ నిజంగా భాధితుల కోసం కాకుండా కేవలం తన రాజకీయ మైలేజీ కోసమే మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.తెలంగాణ లో ఎంతో మంది మైనర్ బాలికలు, మహిళలు అత్యాచారానికి గురైనప్పుడు ఏ మాత్రం స్పందించని ప్రవీణ్ ఇంతలా స్పందించడంలో కారణమేందని ప్రశ్నించారు.భగీరథ్ పై నమోదైన కేసు విషయంలో వాస్తవాలు వెల్లడయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిందని తెలినప్పటికీ, ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడటం సమంజసం కాదని అన్నారు.కోర్టులో ఉన్నటువంటి అంశాన్ని మీడియా ముందు మాట్లాడటమనేది సబ్ జ్యూడిస్ మ్యాటర్ అవుతుందని తెలిసి కూడా ఇలా ప్రవర్తించడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు.భాధితులకు సంబందించిన ఆదారాలేమైనా ఉంటే సిట్ కు అప్పగించాలి కానీ ప్రతీరోజూక మీడియా సమావేశం నిర్వహించి, గోప్యంగా జరుగుతున్న విచారణను ప్రభావితం చేసేలా మాట్లాడటం కరెక్ట్ కాదని ప్రవీణ్ కు సూచించారు. వాస్తవాలను వెలికితీసే పోలీస్ వ్యవస్థ,న్యాయవ్యవస్థ ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా,ప్రెస్ మీట్ ల ద్వారా అవాస్తవాలను ప్రచారం చేయడం కేంద్ర మంత్రి,బీజేపీ జాతీయ నాయకులైన బండి సంజయ్ పై కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు.పోక్సో వంటి సున్నితమైన చట్టాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకోవడమనే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆలోచనలను న్యాయ వ్యవస్థ గమనిస్తుందని అన్నారు.కొడుకు తప్పు చేసినట్లుగా చూపించే కేసులో తండ్రిని ముద్దాయిగా చూపాలనుకోవడమనేది వ్యక్తిగత నేర భాధ్యత అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్దమని అన్నారు.విచారణ పూర్తి కాకముందే రాజకీయ తీర్పులివ్వడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యమని రాజకీయాల్లో ప్రవేశించి, దేవుళ్లను పూజించవద్దని,అగ్రవర్ణాలతో అంటకాగరాదని తప్పుడు ప్రచారాలు చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన దళితులను,బహుజనులను విడదీసే ప్రయత్నం చేసిన చరిత్ర ప్రవీణ్ కుమార్ దని విమర్శించారు. గతంలో బీఎస్పి లో ఉన్నప్పుడు కేసీఆర్ ను,కేటీఆర్ ను తిట్టి మళ్ళీ అదే పార్టీ లో బానిస బతుకుతున్న ప్రవీణ్ కు విశ్వసనీయత లేదని అన్నారు. భగీరథ్ కేసులో ప్రవీణ్ కుమార్ అత్యుత్సాహన్ని తగ్గించుకొని రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నో అన్యాయాలపై స్పందించిభాధితులకు న్యాయం చేసే మేధావిగా ఉండాలే తప్ప,బీఆర్ఎస్ పార్టీకి బానిసగా మారొద్దని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**